క్లుప్తంగా

నూతన వీడీసీ ఎన్నిక



సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సామేల్, సభ్యులుగా చంద్రాగౌడ్, తస్లీమ్, జమున, బ్రహ్మయ్య, ఎంకన్న, వాణి, సాయిలు ఎన్నికయ్యారు.

ఇందల్వాయి మండల రజక సంఘం..

ఇందల్వాయి: ఇందల్వాయి మండల రజక సంఘం నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన దత్తు, ప్రధాన కార్యదర్శిగా గన్నారం ప్రదీప్, ఉపాధ్యక్షులుగా గంగాధర్, కోశాధికారిగా దుబ్బాక గంగారాంలు ఎన్నికయ్యారు. సభ్యులుగా బాబు శరత్, నరసయ్య,మోహన్ తదితరులు ఎన్నికయ్యారు.

కార్మికుడిని ఆదుకోవాలి

నిజామాబాద్ సిటీ : మున్సిపల్ కార్పొరేషన్‌లోని వాటర్ వర్క్స్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు కిందపడి గాయాలపాలైన ఔట్ సోర్సింగ్ కార్మికుడు బిన్ని మధును అన్ని విధాలా ఆదుకోవాలని బీఎల్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న మధును పరామర్శించారు. అనంతరం దండి వెంకట్ మాట్లాడుతూ.. వాటర్‌ట్యాంక్‌పై నుండి జారి పడి తీవ్రంగా గాయపడ్డ అవుట్ సోర్సింగ్‌కార్మికుడి వైద్యఖర్చులన్నీ ఆయనను తీసుకున్న ఏజెన్సీనే భరించాలన్నారు.

'మంగళవారం సెలూన్ షాపులు తెరిచి ఉంటాయి'

నిజామాబాద్‌నాగారం : దసరా పండగ సందర్భంగా నగరంలోని సెలూన్ షాపులను తెరిచి ఉంచుతున్నట్లు నాయిని బ్రహ్మణ నగర ప్రతినిధులు గడీల భూమేష్, లింగపల్లి శ్రీనివాస్, మోతె తరణ్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి మంగళవారం మంగళి షాపులు మూసి ఉండేవని, దసరా పండగ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు తెరిచి ఉంచుతున్నట్లు చెప్పారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ : మండల కేంద్రంలో రూ. 2,66,500, కొండూర్‌లో బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు శనివారం పంపిణీ చేశారు. సిరికొండలో సుజాతకు రూ. 34 వేలు, రాంబాయికిరూ.20 వేలు, సంధ్యకు రూ. 18 వేలు, సంజయ్‌కు రూ. 14 వేలు, రామ్మోహన్‌కు రూ.11500, కావేరికి రూ. 60 వేలు, శ్యామలకు రూ.11 వేలు, గంగాధర్‌కు రూ. 42 వేలు, నర్సు రూ. 22 వేల చెక్కులను అందజేశారు. దేగాం సాయన్న, శోభన్, దిగంబర్, ఆసిఫ్, సలాం, ప్రసాద్, ప్రేమ్, రాజ్‌కుమార్, రవిశంకర్, రామస్వామిగౌడ్ పాల్గొన్నారు. కొండూర్‌లో దశరథ్‌కు రూ. 60 వేలు, లక్ష్మికి రూ. 19వేలు, గోదావరికి రూ. 20 వేలు, రమ్యకు రూ.21 వేలు, సంతోష్‌కు రూ. 16వేలు, శ్రీనివాస్‌కు 32 వేలు, లావణ్యకు రూ. 16 వేల చెక్కులను కాంగ్రెస్ నాయకులు సురేష్‌రెడ్డి, డైరెక్టర్ చిన్నారెడ్డి, రాజారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సదానంద్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డిలు పంపిణీ చేశారు.

ధర్పల్లి: మండలంలోని దుబ్బాకలో బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు పోతన్న, నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ

సిరికొండ: మండల కేంద్రంలో సొసైటీ మాజీ చైర్మన్ మైలారం తొలి సర్పంచ్ రాజపండరి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ శనివారం పరామర్శించారు. రాజపండరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతిపై తాహెర్ సంతాపం వ్యక్తం చేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,18,900	వెండి(కిలో)	1,46,500
22 క్యారెట్స్	1,09,797	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	28	గాజరుగడ్డ	40	80
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	60
జీరకాయ	50	100	దోసకాయ	25	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	30	60
జీర్నీసుకాయ	40	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	40	80	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	35	70
పాలకూర	50	100	కరివేపాకు	40	80
మెంతికూర	70	140	చామగడ్డ	30	60
కొత్తిమీర	50	100	చిక్కుడుకాయ	30	60
పుదీనా	50	100	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్

బల్దియాలో బతుకమ్మ..

నిజామాబాద్ సిటీ : మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం బల్దియా ఆవరణలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్, అడిషనల్ కమిషనర్ రవీంద్ర సాగర్‌లు బతుకమ్మకు పూజలు చేశారు. కొబ్బరి కాయలుకొట్టి గౌరమ్మను కొలిచారు. అనంతరం మహిళా ఉద్యోగులు, డ్వాక్రా సంఘాల మహిళలు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. బతుకమ్మ పాటలకు మహిళలు నృత్యాలు చేశారు. అనంతరం సమీపంలోని బతుకమ్మ కుంటలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు ఏర్పాట్లు చేశారు.



నగరంలోని ఇరిగేషన్ కార్యాలయం ముందు బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు



బతుకమ్మలకు పూజ చేసిన ఇరిగేషన్ అధికారులు, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్, సభ్యులు

ఖానాపూర్, గుండారంలో గ్రామాల్లో సద్దుల సంబురాలు..

నిజామాబాద్ రూరల్: మండలంలోని ఖానాపూర్ ఒకటవ డివిజన్‌లో, గుండారం గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వివిధ రకాల బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. అనంతరం గ్రామాల్లో ఉన్న చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

నగరంలో బతుకమ్మ సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. గంగాస్థాన్ ఫేజ్-2లోని మున్నూరు కాపు సంఘంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





గంగస్థాన్ ఫేజ్-2 లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలు



బతుకమ్మలతో ఆకుల లలిత, మహిళలు



మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దిలీప్‌కుమార్, అడిషనల్ కమిషనర్ రవీందర్ సాగర్



మున్సిపల్ కార్యాలయంలో ..



లయన్స్ సహారా ఆధ్వర్యంలో మహాలక్ష్మినగర్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న కాలనీవాసులు

డీఎస్ సేవలు చిరస్మరణీయం



కంఠేశ్వర్ బైపాస్‌లో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి



డీఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

నిజామాబాద్ రూరల్ : డీఎస్ సేవలు చిరస్మరణీయమని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని కంఠేశ్వర్ బైపాస్‌లో గల డీఎస్ విగ్రహానికి ఆయన పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని, అర్బన్ ఎమ్మెల్యేగా జిల్లా అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, డిచ్‌పల్లి, రూరల్ మండలాల అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, పైస ఎల్లయ్య, గుండారం సింగ్ విండో చైర్మన్ దాసరి శ్రీధర్, సీనియర్ నాయకులు శాంసన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నగరంలోని ప్రగతినగర్‌లో గల డీఎస్ స్వగృహం లో డీఎస్ అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు.

డీఎస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం : బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి

సుభాష్‌నగర్: డీఎస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి పేర్కొన్నారు. శనివారం డీఎస్ 77వ జయంతి సందర్భంగా నగరశివారులోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నాగోళ్ల లక్ష్మీనారాయణ, నాయకులు న్యాలం రాజు, మాజీ కార్పొరేటర్లు ఆకుల హేమలతా శ్రీనివాస్, ఎర్రం సుధీర్, సుక్క మధు, నాయకులు ఇప్పకాయల కిషోర్, నాయుడి రాజన్న, పంచరెడ్డి ప్రవళిక, మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన



ఖలీల్‌వాడి : నగరంలోని కోర్టు చౌరస్తా వద్ద విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై ట్రాఫిక్ సీఐ ప్రసాద్, ట్రాఫిక్ సిబ్బంది సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు శనివారం అవగాహన కల్పించారు. నగరంలోని కోర్టు చౌరస్తా వద్ద విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్, వాహనదారులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు.. విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే దాటాలని, వాహనదారులు జీబ్రా క్రాసింగ్ వద్ద స్టాప్ లైన్‌కు ముందుగానే వాహనాలు ఆపాలని తెలిపారు. అలాగే విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, సీట్ బెల్టులపై అవగాహన కల్పించారు.

పీహెచ్‌సీలో వైద్య శిబిరం

సిరికొండ: మండల కేంద్రంలో పీహెచ్‌సీలో 'స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్'లో భాగంగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. మండల వైద్యాధికారి అరవింద్ ఆధ్వర్యంలో వైద్యులు సుశాంత్, రాజేష్, రమ్య, అక్షయ్, జైన్, ప్రియాంక, గౌతమి, సయ్యద్ అయేషా, ప్రదీప్‌లు రోగులకు వైద్య సేవలందించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

ఖలీల్‌వాడి/జక్రాన్‌పల్లి/మోపాల్/నిజామాబాద్ నాగారం/సిరికొండ/ధర్పల్లి/ ఇందల్వాయి : రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘ ప్రతినిధులు లక్ష్మణ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలోని సీపీ కార్యాలయంలో లక్ష్మణ్ చిత్రపటానికి డీసీపీ బస్వారెడ్డి నివాళులు అర్పించారు. జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్‌లో విగ్రహదాత లోలం జగదీశ్వర్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బిజ్జు దత్తాద్రి ఆవిష్కరించారు.



జిల్లా కేంద్రంలోని సీపీ కార్యాలయంలో..



కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పద్మశాలి సంఘం ప్రతినిధులు



ధర్పల్లిలో..



సిరికొండలో ..

సన్న ధాన్యానికి బోనస్ చెల్లించండి



బర్ధిపూర్‌లో మాట్లాడుతున్న రామకృష్ణ



తూంపల్లిలో సీఈవోను ప్రశ్నిస్తున్న రైతులు

డిచ్‌పల్లి: వేసవి కాలం సీజన్ 2025 లో సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసిన సన్నరకం వరి ధాన్యానికి సంబంధించి క్వింటాల్‌కు రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలని డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) మహాజన సభలో తీర్మానించారు. శనివారం సొసైటీ అధ్యక్షుడు కొసరాజు రామకృష్ణ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించి పలు తీర్మాణాలు చేశారు. రూ.2లక్షల పైబడిన వ్యవసాయ రుణాలు, రుణమాఫీ కాని రైతులకు వెంటనే రైతు మాఫీ వర్తింపజేయాలన్నారు. సొసైటీ సీఈవో కృష్ణ బదిలీని రద్దు చేయాలని తీర్మాణించారు. సొసైటీ కార్యదర్శి పి.నారాయణరెడ్డి, డైరక్టర్లు సాయిలు, నాగేశ్వరరావు, అమర్‌నాథ్, గోపాల్, ఈశ్వరి, జయరాములు, రాజారెడ్డి, మాజీ సీఈవో రాజేశ్వర్, సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా మహాజన సభ

సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన పీఏసీఎస్ మహాజన సభ వాడి వేడిగా జరిగింది. రుణమాఫీ, ధాన్యం తరుగు, తాటిపత్రులు, ట్యాబ్ ఆపరేటర్ జీతాలు తదితర అంశాలపై రైతులు ప్రశ్నించారు. చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ అబ్బాస్, డైరెక్టర్లు ఉన్నారు.

జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామకం



సిరికొండ : ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుగా సర్పల్లి తండాకు చెందిన మాలావత్ చందర్‌నాయక్ నియామకమయ్యారు. మాజీ ఎమ్మెల్సీ, ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాములునాయక్ ఆయనకు నియామకపత్రం అందజేశారు.

ఏఐబీఎస్‌ఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గంగాధర్



జక్రాన్‌పల్లి: రాష్ట్ర ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం సంయుక్త కార్యదర్శిగా జక్రాన్‌పల్లి మండలంలోని లక్ష్మాపూర్ తండాకు చెందిన కొర్ర గంగాధర్‌నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ చేతుల మీదుగా గంగాధర్ నాయక్ నియామక పత్రం అందుకున్నారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు రమావత్ మోహన్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



అమ్మవారిని దర్శించుకున్న బోధన్ ఎమ్మెల్యే



గాయత్రి నగర్‌లో సామూహిక కుంకుమార్చన

శక్తి స్వరూపిణి నమోస్తుతే..



పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అన్నదానంలో పాల్గొన్న సీపీ సాయిచైతన్య



కుమార్‌గల్లీలో లక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు

నిజామాబాద్ సిటీ/సిరికొండ/ఖలీల్‌వాడి : నగరంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మండపాల భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.ఈసందర్భంగా నిర్వహించే కుంకుమార్చనలో మహిళలు పాల్గొన్నారు. జిల్లాకేంద్రంలోని జెండాగల్లిలోని హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.కాంగ్రెస్ నాయకులు ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హుందన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజారెడ్డి, నిజామాబాద్ సొసైటీ మాజీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ తదితరులున్నారు. సిరికొండ మండలం గడ్కోల్ తదితర గ్రామాల్లో దుర్గామాత మండపాల్లో కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నగరంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆరవ రోజు లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సీపీ పోతరాజు సాయిచైతన్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదనపు డీసీపీ (ఏఆర్) రామచంద్రరావు , నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, సీటీసీ ఏసీపీ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీశైలం, పోలీస్ సిబ్బంది తదరితరులున్నారు.





సీతారాంనగర్ కాలనీలో దుర్గామాత వద్ద కుంకుమార్చలో పాల్గొన్న మహిళలు, గడ్కోల్‌లో ..

దుప్పట్లు, ఆహార పొట్లాల పంపిణీ

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: ధర్మపురి శ్రీనివాస్ 77వ జయంతిని పురస్కరించుకుని శనివారం నిజామాబాద్ రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ ప్రాంతాల్లోని యాచకులకు 45వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల హేమలత శ్రీనివాస్ దుప్పట్లు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేకమందికి రాజకీయ జీవితం ఇచ్చిన డీఎస్ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించారన్నారు. ఆకుల శ్రీనివాస్, ధాత్రిక రమేష్, శ్రీహరి శర్మ, బంజ రమేష్, ఆకుల నాగభూషణం, అనిల్ పాల్గొన్నారు.



దుప్పట్లు అందజేస్తున్న శ్రీనివాస్

కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు లేకుండా చూస్తాం



మోపాల్‌లో మాట్లాడుతున్న చైర్మన్ గంగారెడ్డి

మోపాల్: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా, లేకుండా చర్యలు చేపడుతామని మోపాల్ సొసైటీ చైర్మన్ గ్యానాజి గంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలోని సొసైటీ ఆవరణలో మహజన సభ చైర్మన్ గంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా రైతులందరికీ రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని, సన్నరకాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని మహజన సభ తీర్మానించింది. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, లారీల కొరత లేకుండా చూడాలని, ధాన్యం క్రమసంఖ్యలో తూకం వేసేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రైతులు కోరారు. అనంతరం చైర్మన్ గంగారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేలా గ్రామాల్లో రైతుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం బోనస్ చెల్లించేందుకు సిద్ధంగా ఉందన్నారు. దీపావళిలోపే కొనుగోళ్లు చేపట్టేలా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోందని పేర్కొన్నారు. సమావేశంలో సీఈవో సాయిచంద్, డైరెక్టర్లు ఉమాపతిరావు, సుమన్, సతీష్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నరేందర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లతో ఉపాధి అవకాశాలు

నిజామాబాద్ సిటీ : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 65 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను శనివారం హైదరాబాద్‌లోని మల్లెపల్లి ఏటీసీ సెంటర్ నుంచి మంత్రులు జి.వివేక్ వెంకటస్వామి, డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టీ.ఐ) ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఏ.టీ.సీ కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి షబ్బీర్ అలీ ప్రారంభించారు. ఏ.టీ.సీ కేంద్రాలలో వివిధ కోర్సులలో శిక్షణ అందించేందుకు వీలుగా నెలకొల్పిన ఆధునిక యంత్రాలను పరిశీలించారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లాలోని బోధన్, కమ్మర్‌పల్లి, భీమ్‌గల్, నిజామాబాద్ లలో ఐదు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఒక్కో ఏ.టీ.సీ సెంటర్ కు రూ. 4.70 కోట్ల నిధులను ఖర్చు చేశారని వివరించారు. ఈ అవకాశాన్ని యువతీ, యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, ఏటీసీ కేంద్రాల ప్రిన్సిపాల్స్, ఇన్ స్ట్రక్టర్లు, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.